

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 13 ఏప్రిల్ 2025 13 పేజీలు


## రామ లక్ష్మణ జానకి...
# జై భోలో... హనుమాన్ కీ...

2లో



- హనుమాన్ భక్తులతో కాషాయమైన కొండగట్టు..
- లక్షలాదిగా తరలివచ్చిన స్వాములు..భక్తులు...
- ఘనంగా చిన్న హనుమాన్ జయంతి వేడుకలు..

సూర్య మల్యాల

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టులో ఈనెల 11న చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.. రెండో రోజు శనివారం చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని హనుమాన్ మాలధారణ ధరించిన స్వాములు లక్షలాదిగా కొండగట్టుకు తరలివచ్చారు.. జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ స్వాములు పాదయాత్ర చేస్తూ కొండపైకి శుక్రవారం రాత్రి చేరుకున్నారు. ఆలయం పరిధిలో ఎండ తీవ్రత నుండి తట్టుకునేందుకు స్వాములకు భక్తులకు చలువ పందిళ్లను తాగేందుకు మంచినీటిని సౌకర్యం కల్పించారు. మాలధారణ విరమణ చేసుకుని స్వాములకు ప్రత్యేక గదులలో వేద పండితుల మధ్యన విరమణ చేసుకుంటున్నారు. భక్తుల కోసం 14లడ్డూల కౌంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. రాష్ట్రం నుండి కాకుండా వివిధ రాష్ట్రాల నుండి హనుమాన్ మాల ధరించిన స్వాములు లక్షలాదిగా తరలివచ్చి విరమణ చేసుకుని స్వామివారిని దర్శించుకున్నారు.. జై హనుమాన్ జైశ్రీరామ్ అంటూ కొండగట్టు ప్రాంగణమంతా మార్మోగుతుంది. దీంతో కొండగట్టు ప్రాంతమంతా కాషాయం అయిపోయింది.











## కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు తెలంగాణకు ద్రోహం చేసే పార్టీలే

- మరొక 25 ఏళ్లు చెక్కుచెదరని పార్టీగా బిఆర్ఎస్ పార్టీ
- గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష
- రజతోత్సవ సభకు తరలిరావాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

(వివరాలు 2లో)



## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు
- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సూర్య గంగాధర

(వివరాలు 2లో)



# కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు తెలంగాణకు ద్రోహం చేసే పార్టీలే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు తెలంగాణకు ద్రోహం చేసే పార్టీలే...మరొక 25 ఏళ్లు చెక్కుచెదరని పార్టీగా బిఆర్ఎస్ వుంటుందని...పార్టీ రజతోత్సవ సభకు తరలిరావాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు నిచ్చారు.శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడంకోసం వచ్చిన కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తీ లో తలపెట్టనున్న రజితోత్సవ సభకు కరీంనగర్ జిల్లా నుండి ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపు నిచ్చారు.ప్రాంతీయ పార్టీలు ఎన్నో పుట్టుకొచ్చి కనుమరుగయ్యాయి కానీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమే 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.తెలంగాణ అస్తిత్వాన్ని,యాసను, భాషను, సాంప్రదాయాలను చాటి చెప్పిన ఏకైక పార్టీ ,తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.రజతోత్సవ సభ నిర్వహణకు ప్రభుత్వం నుండి పోలీసుల నుండి ఇప్పటివరకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదు దీనిపై కోర్టును ఆశ్రయించాం...శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ సభను నిర్వహించుకుంటాం.. ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా 1250 ఎకరాల ప్రాంగణంలో సభ నిర్వహిస్తాం అని అన్నారు.సభ కోసం ఆర్టీసీకి ఇప్పటికే 3000 బస్సులను కేటాయించాలని ఇప్పటికే దాదాపు 10 కోట్ల రూపాయలను చెల్లించాము. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పది లక్షల వాటర్ బాటిళ్లు 10లక్షల మజ్జిగ ప్యాకెట్ల



తో పాటు డాక్టర్ల బృందాలతో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసాం ...తెలంగాణ ఉద్యమ సమయంలో మొదటి నుంచి వెన్నంటి ఉన్న సహచరులను కలుపుకొని ఈ ఏడాది అంతా నిర్వహించబోతున్నాం అని అన్నారు.మే నెల నుండి డిజిటల్ పద్ధతిలో సభ్యత్వం నమోదు ప్రక్రియ చేపడుతున్నాం...వచ్చే దసరా లోపు పూర్తిస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు.11 నెలలుగా బిజెపి చేస్తున్న అరాచకం , 16 నెలలుగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గ పాలన ను ఎండగడుతాం..కెసిఆర్ హయాంలో రెండు వేసవిలో సైతం చెరువులు మత్తడి దూకాయి ...కాలేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా సస్యశ్యామలంగా విరాజిల్లింది.కేవలం కెఆర్ పై కోపంతో మేడిగడ్డ ప్రాజెక్టుపై దుశ్రప్రచారం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జలాశయాల లో నీటి ఎద్దడి కనిపిస్తోంది .తమ పార్టీపై కక్షతో కాలేశ్వరం జలాలను వృధాగా సముద్రం పాలు చేస్తున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతుబంధు ఇవ్వలేదు రుణమాఫీ కూడా చేయలేదు రైతు బీమా తో పాటు వ్యవసాయానికి కరెంటు సైతం ఇవ్వలేకపోతోంది కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పటికే దాదాపుగా 525 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు అని అన్నారు.దేశంలోనే అతిపెద్ద మోసం కంచ గచ్చిబోలి భూముల వ్యవహారం ...2029 లో అధికారంలోకి వచ్చాక కంచ గచ్చిబోలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని ఒక్క ఇంచు భూమి ఎవ్వరు కొన్న దాన్ని రద్దు చేస్తాం అని అన్నారు.గ్రీన్ జోన్ గా , అంతర్జాతీయ ప్రమాణాలతో ఈకో పార్క్ నిర్మిస్తాం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అపరిచితుడులా వ్యవహరిస్తున్నారు.రేవంత్ రెడ్డి ఒక పెద్ద ఫేక్ అని అన్నారు.ముఖ్యమంత్రి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల తాకట్టు వ్యవహారంపై రేవంత్ రెడ్డి ఒకలా మాట్లాడితే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ మరోలా మాట్లాడుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య సయోధ్య కొరవడింది..ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజాస్వామ్య స్ఫూర్తితో కె.వి.ఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని స్థానికుల ఆందోళనతో రద్దు చేసాం అని అన్నారు.మూసి ప్రక్షాళన లో లక్షన్నర కోట్ల అవినీతి జరుగుతుంది .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలకు నిధులు లేవు కానీ మూసి ప్రక్షాళనకు మాత్రం లక్షన్నర కోట్లు నిధులు ఎలా ఖర్చుపెడతారు....మూసి ప్రచారణపై స్థానికులు వ్యతిరేకిస్తున్నారుఅమృత్ కుంభకోణం జరిగిందని మేము ఆరోపిస్తుంటే బిజెపి నేతలు ఎందుకు మౌనంగా ఉంటున్నారు.. బిజెపి కాంగ్రెస్ ఒక్కటి కాకపోతే దర్యాప్తు సంస్థలను రంగంలోకి దించండి ..ఆర్ఆర్ టాక్స్ పై స్వయంగా ప్రధాని మోడీ ప్రస్తావించారు ఇప్పుడెందుకు మూగబోయారు అని ప్రశ్నించారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**సూర్య గంగాధర**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యాసంగి పంట కాలానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించామని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కురిక్యాలలో రామడుగు మండల కేంద్రంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 72 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే శ్రీపాద సాగర్, ఎస్ ఆర్ ఎస్ పి, కడెం వంటి ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వరద కాలువ, కాకతీయ కాలువల ద్వారా



సమృద్ధిగా సాగునీరు వస్తోందని తెలిపా రు. చెప్పిన విధంగానే రెండు లక్షల రైతుల రుణమాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి కట్టింగులు లేకుండా కొనుగోలుకు ఆదేశించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నిరంతరం సాగునీరు అందించి ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చూశామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని ఇరిగేషన్ హబ్ గా మారుస్తామని, కోనసీమను తలపించే విధంగా చేస్తామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ, త్రాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని అన్నారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బీర్ల వెంకటేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మనపల్లి తిరుమల తిరుపతి,డిసిఓ రామానుజచార్యులు, సివిల్ సప్లై డిఎం రజినీకాంత్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, తాసిల్దార్ అనుపమ, రాజగోపాల్ రెడ్డి,పురుమల్ల మనోహర్,బుర్గు గంగన్న, సత్తు కనుకయ్య, కరుణాకర్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, దికొండ మధు,ఆకుల ఆంజనేయులు, ముద్దం నగేష్,రెండ్ల శ్రీనివాస్,దోమకొండ మహేష్, అట్లా శేఖర్ రెడ్డి, గునుకొండ బాబు, జవ్వాజి మహేందర్, మేర్జ కొండయ్య, నల్లల రాజేంద్రర్, ఎంపీడీవోలు ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు జోనల్ స్థాయి అంతర్జాతీయ సాంఘిక శాస్త్ర ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సాంఘీక శాస్త్రం ద్వారా విద్యార్థులకు సామాజిక అవగాహన పెరుగుతుందని ముఖ్యంగా సమాజంలో నిర్వర్తించాల్సిన భాద్యతల గురించి స్పష్టంగా తెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించినటువంటి సాంఘీకశాస్త్ర ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రశంసా పత్రాల ప్రధానం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైనారు. గత నెలలో న్యూఢిల్లీకి చెందినటువంటి ప్రముఖ పోట పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి అంతర్జాతీయ సాంఘీక శాస్త్రం ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి బొంగోని కార్తికేయ, 6వ తరగతి, బంగారు పతకం, హరి శ్రీహరిణి, 8వ తరగతి, బంగారు పతకం, యం. విఘ్నేష్చంద్ర 8వ తరగతి, రజత పతకం, యం. హిమేశ్ చంద్ర, 9వ తరగతి, బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు విజేతలకు అభినందనలు తెలియజేసి పుష్పగుచ్చాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానంచేసి భవిష్యత్ మరిన్ని ఘనవిజయాలను నమోదు చేసి పాఠశాలకు వన్నె తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## రామ లక్ష్మణ జానకి...జై భోలో.. హనుమాన్ కీ...

(మొదటి పేజి తరువాయి)

**- స్వామివారికి పూలు పండ్లతో ప్రత్యేక అలంకరణ ..**



కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు శనివారం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అంతకుముందు వివిధ అభిషేకాలు నిర్వహించారు స్వామివారిని పూలు పండ్లతో అలంకరించారు.

**- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..**

కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హనుమాన్ జయంతి సందర్బంగా ర్యాలీకి పటిష్ట బందోబస్తు

**- కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హనుమాన్ జయంతి సందర్భంగా శనివారంనాడు కరీంనగర్ నగరంలో నిర్వహించు వీర హనుమాన్ విజయయాత్ర కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ విధుల్లో పాల్గొంటున్న అధికారులకు ఆయన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 450 మంది పోలీసు అధికారులు ఈ బందొబస్తు విధుల్లో పాల్గొంటున్నరన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రూఫ్ టాప్, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఇలా పలు రకాల విధులు కేటాయించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చోట్ల దారి మళ్లింపు చర్యలు చేపట్టామని తెలిపారు. వీర హనుమాన్ విజయాత్ర ర్యాలీకి పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

## పివి విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తా

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావడం హర్షనీయమని, ఆయన విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పివి గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు అని అన్నారు. మహాత్ముల, మహనీయుల ప్రతిమలు విగ్రహాల రూపంలో ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం, శుభసూచకం అని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన పివి సేవా సమితి, అలయన్స్ క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పివి సేవ సమితి అధ్యక్షుడు తూము వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఛలో ఎల్కతుర్తి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య హుజురాబాద్**



ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ ఛలో ఎల్కతుర్తి పోస్టర్ ను శనివారం హుజురాబాద్ పట్టణంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం 25 సంవత్సరాల క్రితం తెలంగాణ జాతిపిత కేసిఆర్ ఏర్పాటు చేసిన పార్టీ అని, మొక్కవోని ధైర్యంతో తెలంగాణ రాష్ట్ర సాధన చేసి దేశానికి స్ఫూర్తిగా కేసిఆర్ నిలిచారని అన్నారు. అంతటి గొప్ప పార్టీ రజితోత్సవాలు నిర్వహించుకుంటున్నారని, ప్రజలంతా భారీ సంఖ్యలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గందె శ్రీనివాస్, కోండ్ర నరేష్, కమలాకర్ గౌడ్, పంజాల శ్రీధర్, దిల్ శ్రీను, తాటిపాముల రాము, మధు, డిష్ రమేష్, కేసరి మధుకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష

## - ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఆకాంక్ష అని ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో స్థానిక ఇందిరా కాంతి మహిళా శక్తి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి వారిని కోటీశ్వరులను చేయాలన్న నేపథ్యంలో రాష్ట్రంలో 50 శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించడం జరిగిందని అన్నారు. చందుర్తి మండల మహిళా సంఘాల సమైక్యతకు గాను 30 లక్షల నిధులను బస్సు కొనుగోలు చేయుట కొరకు కేటాయించడం జరిగిందని మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లును ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మహిళల కొరకు అనేక పథకాలను ప్రవేశపెట్టి వారికి ప్రాధాన్యత కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో మహిళలు సంతోషిస్తున్నారని అన్నారు.

**- ప్రజా ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలతో పెద్దపీట వేసిందని వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రైతులకు ఏకకాలంలో వారి ప్రయోజనాల కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ



చేయడం జరిగిందని రైతులకు నాణ్యమైన విద్యుత్తు, ఎరువులు, వంగడాలు ప్రభుత్వం తరపున అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యమును సరఫరా చేయుటకు గతంలో రెండు లారీల ఏజెన్సీలు ఉన్నదాన్ని ఐదు ఏజెన్సీలకు పెంచామని లారీల కొరత లేకుండా చేశామని ఈ సందర్భంగా అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ప్రకటిస్తూ రైతులు సన్న రకం వడ్లను పండించే విధంగా ప్రోత్సహించుట కొరకు సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలబోనస్ కూడా ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని సహనంతో కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరిస్తూ ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూడాలని సకాలంలో రైతులకు టర్పైన్స్ అందించి ధాన్యం తడకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య రైతులు పండించిన పంటను ఆరబెట్టుకోవడానికి అలాగే గ్రామంలో క్రీడా మైదానం కొరకు గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 176/1 లో భూమిని కేటాయించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రెండు మూడు రోజులలో అట్టి భూమిని పరిశీలించి రైతులకు కేటాయించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇస్తానని చెప్తూ స్థానిక నాయకులు రైతు సంఘాల నాయకులు రైతులు అధికారులు ముందుండి అట్టి భూమిని స్వాధీనం చేసుకొని కల్లానికి క్రీడా మైదానాలకు వినియోగించుకోవాలని సూచించారు. రైతుల వెనువెంటనే ఉంటూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుటకు తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వప్న, ఎ పి ఎం రజిత మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి. మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, భీమరాజు కనక రాజు, మర్రి కృష్ణ, కత్తి శంకర్, మహిళా సంఘాల నాయకురాళ్లు, వివిధ కుల సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య బోయినపల్లి**

మండలం అనంత పల్లి గ్రామంలో శనివారం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులకు సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని రైతులకు



నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరపున అందిస్తుందన్నారు. రైతుల ప్రజలను ప్రయోజనాల కోసం రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. సన్నరకం వడ్లను పండించే రైతులకు ప్రోత్సహించాలని ప్రతి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. తహసిల్దార్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, సెస్ డైరెక్టర్ సుధాకర్, ఏవో ప్రణీత ఐకెపి ఎపిఎం జయసుధ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, నాయకులు పులి లక్ష్మీపతి గౌడ్, ఏనుగుల కనకయ్య, భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సాంబ లక్ష్మీ రాజం, జంగం అంజయ్య, సత్యం, ధర్మయ్య, శోభన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం గర్వకారణం

**- డిటిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు**

**- చలివేంద్రంను ప్రారంభించిన ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



ఉపాధ్యాయులు సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం గర్వకారణమని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ స్థూపం వద్ద డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (DTF) గంభీరావుపేట మండల యూనిట్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ వృత్తి నిబద్ధత పాటు సామాజిక బాధ్యతను గౌరవిస్తూ,చలివేంద్రం ద్వారా సమాజానికి త్రాగునీటి సౌకర్యం కల్పించడం చాలా మంచి ఆలోచనఅని ఉపాధ్యాయులు తమ వృత్తి కర్తవ్యంలో మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతల్లోనూ ముందుండడం అభినందనీయమని అన్నారు. డిటిఎఫ్ మండల యూనిట్ మంచి ఉదాహరణగా నిలిచిందన్నారు. ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల అవసరాలపై స్పందించే ఉపాధ్యాయ సమాజం మనకు అభిమానం. ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరింత మందిలో సామాజిక చైతన్యాన్ని పెంచుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ గంగారాం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి, రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ గౌడ్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు షీలా కుమార్, ప్రధాన కార్యదర్శి దోసల మధు, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం విష్ణు ప్రసాద్, డిటిఎఫ్ కార్యకర్తలు ధైత్య శ్రీనివాస్, శనిగరం ఆనందం, దోసెల శ్రీనివాస్, సంపత్ కుమార్, కుమ్మర వేణి శ్రీనివాస్, పాశం తిరుపతిరెడ్డి, మిట్టపల్లి దేవేంద్రం, ఎండి బద్రుద్దీన్ ఖాన్, ఎం రాజు, భరత్ రెడ్డి, చింతల రాజు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి హనుమాన్ దీక్ష స్వాములు సింధూరం సమర్పించారు. భక్తి శ్రద్ధలతో పూజించాలి అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామిని శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ విప్‌కు ఆలయ ఈఓ నాగరపు శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆది శ్రీనివాస్‌కు అర్చకులు వేదో ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా కాకున్నా ప్రతి ఏటా ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకునేవాడినని, అంజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ అధికారులు, అంజన్న భక్తుల సూచనల మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష స్వాములు మాట్లాడుతూ ఆలయంలో ఉదయం నుండే అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులతో పాటు హనుమాన్ దీక్షాపరులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జామా మసీదులో శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా జామా మస్జిద్ కమిటీ అధ్యక్షులు జహంగీర్ మాట్లడుతూ దేవుడికి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వస్తుందన్నారు. పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా చేయాలన్నది బీజేపీ లక్ష్యమని వారు ఆరోపించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్,కోశాధికారి లారీ అహ్మద్, ఉపా ధ్యక్షులు డీలర్ బాబా, సలహాదారులు డాక్టర్ అహ్మద్,జాఫర్ షరీఫ్,ఖాదర్,చాంద్ పాషా,ముజఫర్, మాజిద్, రఫీక్, ఇర్ఫాన్,రిజ్వాన్,ఆసిఫ్,అంజద్,తాజ్,ఇమామ్,తబ్రేజ్,జీశాన్ పాల్గొన్నారు.

### వాడవాడలా ...

# అంజన్నకు పూజలు, అభిషేకాలు, పల్లికి సేవలు

### - భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**సూర్య మెట్‌పల్లి**

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణం తో పాటు ఆయా గ్రామాల్లో హనుమాన్ దేవాలయాలు భక్తులు, దీక్ష స్వాములతో కిటకిటలాడాయి. వాడవాడలా దేవాలయాల్లో కొలువైన అంజన్న స్వామికి భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. రూరల్ మండలం లోని గండి హనుమాన్, పాటిమీది హనుమాన్ దేవాలయంతో పాటు పట్టణంలోని కాశిబాగ్, గోల్ హనుమాన్, కోదండ రామా లయం, అయ్యప్ప స్వామి దేవాలయం, రాంనగర్ స్వయంభూ హనుమాన్ దేవాలయం, అభయ హస్త హనుమాన్ దేవాలయాల్లో భక్తులు స్వామి వారికి పల్లకి సేవలు, హెూమం, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ



చేశారు. ఆయా దేవాలయాల్లో జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం తదితర నాయకులు పాల్గొన్నారు.

**- అన్నప్రసాద వితరణ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే**

పట్టణంలోని గోల్ హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ సరోజ దంపతులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అంతకుముందు దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్, భీమనాతి సత్యం, భూమయ్య, చిన్న రెడ్డి, రామగిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.




# సన్న బియ్యంపై బిజెపి రాజకీయం చేస్తుంది

### - బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీ ఎందుకు చేయడం లేదు
### - బిజెపి అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు - మాది ముమ్మాటికీ ప్రజల సంక్షేమ ప్రభుత్వం
### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీపై బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండి పడ్డారు. శనివారం మం డల కేంద్రంలో, సిరికొండలో ఐకెపి ఆద్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అసత్య ప్రచారం చేస్తూ, గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకులు, తెలంగాణ లో సన్న బియ్యం పంపిణీ చేస్తే, బిజెపి పాలిత రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వారికి హితవు పలికారు. మా ప్రభుత్వం ముమ్మాటికీ ప్రజా సంక్షేమ ప్రభుత్వమని అందుకే మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను



చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 50శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని, రెట్కతులు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తూ ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనం కోసం నాణ్య మైన విద్యుత్, ఎరువులు, రుణ మాఫీ, సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు రూ ఐదు వందల బోనస్ అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రూ: 500 సిలిండర్ వంటి అనేక పథ కాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆనం తరం మండల కేంద్రంలోని గుంటి పెరుమాళ్ల హనుమాన్ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలిచాల సత్య నారాయణ, వర్ధినేని లింగారావ్, కల్లెడ గంగాధర్, పిడుగు తిరుపతి రెడ్డి, అంబటి రాధ కృష్ణ, మాదిగ న్యావనంది శేఖర్, పాల నవీన్, మ్యదరవేణి రాజు, గడ్డం స్వామి రెడ్డి, వాకిటి రాజ రెడ్డి, ఐకెపి ఎ పిఎం నరహరి, సీసీలు అంజయ్య, విజయ లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ పరిశీ లకులు నాగేష్, రెట్కతులు ఉన్నారు.

# 41 అడుగుల సనాతన ధర్మ ధ్వజం ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం 41 అడుగుల సనాతన ధర్మ ధ్వజం జగిత్యాలలో ఆవిష్కరించారు. నంబి వేణుగోపాల్ కౌశిక్ ధ్వజం ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ ధ్వజం ఏర్పాటు చేసిన చిప్పరి రాజు మ్యాన మహేష్ టీంకి ధ్యన్యవాదాలు తెలిపారు. సనాతన ధర్మం శాశ్వతమైనది. దాని శాశ్వతత్వం గురించి ఎవరూ ఎటువంటి ప్రశ్నలను లేవనెత్త లేరు. సనాతన ధర్మం భారత జాతీయ మతం అని ధ్వజస్తంభం ఆవిష్కరణ కార్యక్రమంలో అన్నారు. ముదిగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మంపై కొంతమంది వ్యాఖ్యలపై తీవ్ర వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో ఇలా అన్నారు. సనాతన ధర్మాన్ని శపించే వ్యక్తులు కొందరు



ఉన్నారు. భారతదేశంలో నివసిస్తున్నప్పటికీ, వారు భారత విలువలు, సూత్రాలు, ఆదర్శాలపై దాడి చేయడానికి వెనుకాడరు. ఇది అన్ని కాలాల్లోనూ జరిగింది. కొంతమంది దేవుని ఉనికిని తిరస్కరించడం కూడా ఇదే మొదటిసారి కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముది గంటి రవీందర్ రెడ్డి, రాజు, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, మ్యాన మహేష్, శీలం ప్రియాంక ప్రవీణ్, వొద్దినేని లతా రామ్మోహన్ రావు, సీపెల్లి రవీందర్, లింగంపెట శ్రీనివాస్, గుర్రం రము, బిజెపి పట్టణ అధ్యక్షులు కోక్కు గంగాధర్, జుంబర్తి రాజు, సంపూర్ణ చారి, సిరిసిల్ల వేణుగోపాల్, నిర్వాహకులు చొప్పారి రాజు, బడే శంకర్, పొరండ్ల భిక్షపతి, కూతురి చంద్రయ్య, బ్రమండబీరి నరేష్, గోపి శ్రీను, టోపీ శ్రీను, గంగా ధర్, కృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షు లు జిట్ట వేని అరుణ్ కుమార్, భుమన్న, జిల్లా సహా కార్య దర్శి గజోజీ సంతోష్, బిట్టు, కొండ వేణు, వేముల దేవరజం, బండారి మల్లికార్జున్, కట్ట విజయ్, లెక్చరర్ రాజన్న, కూర్మచలం సతీష్, వెంకటేశ్వర్ రావు, గడ్డల లక్ష్మి, బుర్ర ప్రవీణ్, శ్రీను, భార్గవ్, వికాస్ రావు, నాగరాజు, వేముల సంతోష్, టైగర్, పవన్ సింగ్ పాల్గొన్నారు.

## అంజన్నకు అరటి ఆకులు కమలం పువ్వుల అలాంకరణ

**- పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య మెట్‌పల్లి**





హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ స్వయంభు హను మాన్ ఆలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు ఆలయ అర్చకు లు అరవింద్ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి సుగంధ ద్రవ్యాలు, పంచా మృత అభిషేకాలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దీక్ష పరుల భజ నలు హనుమాన్ చాలీసా పారాయణం భక్తి భావాన్ని చాటింది జయంతిని పురస్కరించుకొని అరటి చెట్లతో కమలం పువ్వుల అలంకరణలో స్వామి వారు భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సుధాకర్, నగేష్, శ్రీనివాస్, కళ్యా ణ్, జలంధర్, ప్రసాద్, శేఖర్, కృష్ణమాచారి, శివానంద్, అరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమత్ విజయోత్సవ వేడుకలు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని వివిధ గ్రామాల్లోని అంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమత్ విజయోత్సవ (హను మాన్ చిన్న జయంతి) పండుగ వేడుకలను ఆయా ఆలయాలలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. విజయోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బతకపల్లి గ్రామంలోని కొచ్చేరువు గుట్ట భక్తాంజనేయ స్వామి, పలు గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో ఆలయాల పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం నుండే అంజన్న స్వాములు, భక్తులతో ఆలయాలు కిటకిటలా డాయి. జైశ్రీరామ్ జై హనుమాన్ రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నామస్మరాలతో ఆలయాలు మారు మ్రోగాయి. భక్తులు హనుమాన్ దండకం, చాలీసా పారాయణాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఉపవాసాల తో ఆధ్యాత్మిక చింతనతో గడిపారు. భజనలు కీర్తనలు ఆలపిస్తూ భక్తితో పరవశంతో మునిగితేలారు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు నాగరాజు శ్రీనివాస చార్య, మధుసూదనాచార్య, మహేంద్ర చార్య, మధుకరాచార్య, ధీరజాచార్య, అభిలాష చార్య పాల్గొన్నారు.

## ఉచిత ఆటో వాహనా సదుపాయాన్ని కల్పించిన మాజీ సర్పంచ్ అరవింద్ గౌడ్

**సూర్య గొల్లపల్లి**



శ్రీ గుండు ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్ ఆలయానికి విచ్చేస్తున్న రాఘ వపట్నం, గంగదేవిపల్లి ప్రజలకు, భక్తులకు గుండు హనుమాన్ టెంపుల్ వరకు ఉచితంగా ఆటో వాహన సదుపాయాన్ని కల్పించడం జరిగింది. కావున గ్రామ ప్రజలందరూ కూడా ఈ మా యొక్క ఉచిత వాహన సదు పాయాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉపయోగించుకోవాలని అరవింద్ గౌడ్ అన్నారు.

## చిన్నారి మృతికి పాఠశాల విద్యార్థుల సంతాపం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం కందేన కుంట పాఠశా లలో 2వ తరగతి చదువుచున్న గడ్డం వైష్ణవి శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మి కంగా మృతి చెందింది. కాగా శనివారం చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని విద్యార్థులు శనివారం సంతాపం వెలిబుచ్చారు. పాఠశాలలో 2నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల విద్యాధికారి నాగ భూషణం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగెం శ్రీనివాస్, అంగ న్వాడీ టీచర్ బద్ది పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 13 ఏప్రిల్ 2025 5


# తెలంగాణ అభివృద్ధి లక్షల కోట్లు ఇస్తున్న కేంద్రం

## -బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు రూ.లక్షల కోట్ల నిధులను సమకూర్చుతున్నా, కాంగ్రెస్ నేతలు మాత్రం అసత్యాలు ప్రచారం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి మండిపడ్డారు. గావ్ చలో ఘర్ చలో కార్యక్ర మంలో భాగంగా పెద్దపల్లిలోని 35వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కేంద్రం చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, పేదప్రజల కోసం ఎలాం టి షరతులు లేకుండా ముద్రరుణాలు, ఉజ్వల గ్యాస్, వైకుంఠధామాలు, ఎల్ఈడి బల్బులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు సబ్సిడీలు, రైతు వేదికల నిర్మాణానికి నిధులు అందిస్తున్నదని తెలిపారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు 14వ ఆర్థికసంఘం ద్వారా ప్రతీ ఏడు పెద్దఎత్తున నిధులు సమకూరుస్తున్నదని వివరించారు. కోవిడ్ మహమ్మారిని అంతమొం దించే కరోనా టీకాలను ఉచితంగా వేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదని గుజ్జుల స్పష్టం చేశారు. 5కిలేల సన్నబియ్యం పథకం తమదేనని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఐతి భోజనాల పేరిట వారు ఇస్తున్న కిలోబియ్యాన్ని కూడా వారే తింటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలను గెలిపిస్తే, ప్రజలవెంట ఉండి నిజాయితీగా సేవలు చేస్తారన్నారు. అనంతరం బస్తీవాసులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, వెల్లంపల్లి శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, మౌఠం నర్సింగం, జంగ చక్రధర్ రెడ్డి, పెండ్యాల కుమార్, మేరుగు రవీందర్, చంద సతీష్, ఠాకూర్ సతీష్ సింగ్, మిట్టపల్లి వెంకటేషం, భూషనవేని శ్రీనివాస్ గౌడ్, చిలివేరు ఓదెలు, రేవెల్లి సందీప్, రామగిరి అఖిల్, దూలం సతీష్, భూషనవేన ఉపేందర్, గాండ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

## - ఆల్ ఇండియా ముస్లిమ్ పర్సనల్ లా బోర్డ్ డిమాండ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు డిమాండ్ చేసింది. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్, డీసెంట్ ఫంక్షన్ హాల్ లో శు క్రవారం సాయంత్రం ముస్లిం సోదరులు భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణా మరియు ఇతర ప్రాంతాల: నుండి వచ్చిన ప్రఖ్యాత ఇస్లామిక్ పండితులు, సమాజ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిందని, దీనివల్ల సమాజంలో ముస్లిం ఆస్తులపై ముస్లింలు హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో ఈ బిల్లును తీసుకొచ్చిం దని, దీనివల్ల దేశంలో లాభం కంటే నష్టమే ఎక్కువ అని అన్నారు. ఈ బిల్లును పార్లమెంట్లో, రాజ్యసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం తెల పడంలో కనీసం ముస్లిం మత పెద్దల సూచ నలు తీసుకోకుండా ఏకపక్షంగా బిల్లును ఆమోదించారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముస్లిం సమాజం మేలుకొని ఈ బిల్లుని రద్దు చేసే వరకు తమ ఆందోళనను కొనసావిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే ఈ బిల్లు రద్దు కోసం న్యాయ పోరాటం కూడా చేస్తామని, భారత రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవ స్థ పట్ల తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ సాదిక్ మోహి యుద్దిన్ ఫహీమ్,మౌలానా ఫయాజ్ అహ్మద్ రషాదీ, షేక్ రుక్నుద్దిన్ ,ముఫ్తీ మజహార్ ఖాస్మీ, ఉస్మాన్, ఫక్రుద్దీన్, ముఫ్తీ సయ్యద్ నవీద్ సైఫ్ హుస్సామీ, అతీకుర్ రెహమాన్, తాండ్ర సదా నందం పెద్ద పెల్లి పట్టణానికి చెందిన ముస్లిం పతపెద్దలు, రాజకీయ విశ్లేషకులు, ముస్లిం సోదరులు, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం

## - కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతామని పెద్దపల్లి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి అన్నా రు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లోగాం చలో లో బస్తి చలో కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యక ర్తలు పర్యటించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లను కలిసి నరేంద్ర మోదీ అందిస్తున్న లబ్ధిదా రులకు ఐదు కిలోల రేషన్ గురించి వివరం చాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడి సెంట ర్ ను కలిసి పిల్లలతోటి సరదాగా కార్యకర్తలు మాట్లాడి పౌష్టికాహారాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అదే విధంగా కేంద్ర ప్రభు త్వం ఇచ్చినటువంటి సిసి రోడ్లు, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అంత్యోదయ కార్డుల కింద 35 కిలోలు ఇచ్చేటువంటి నిరుపేదలను కలిసి మాట్లాడారు. రైతులు రైతు కూలీలకు రూ 12 వేలు ఎగపెట్టిందని రైతు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇంతవరకు రెండు పసళ్ళకు రైతు భరోసా ఎగనాగం పెట్టి రెండు లక్షల రుణమాఫీ చేయకుండా,నిరుపేదలకు రూ 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తా మని ఇవ్వకపోవడం, మహిళలకు గృహ జ్యోతి కింద 2500 రూపాయలు ఇవ్వకపోవడం అనేక హామీలు ఇచ్చి మోసం చేసినటువంటి ప్రభుత్వమే నమ్మకం కోల్పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలే చేస్తుందన్నారు.టిఆర్ఎస్ ఎలా మోసం చేసిందో కాంగ్రెస్ అలానే మోసం చేస్తుందని,కచ్చితంగా ఈసారి బిజెపిని ఆదరిస్తాం బిజెపికే ఓటేస్తాం అని పెగడపల్లి ప్రజలు ముక్తకంఠంతో చెప్పడం జరిగిందన్నారు. రెండు పార్టీలు ద్రోహం చేసి గద్దెనక్కి అప్పుల పాలు చేసి భూములను అమ్మే పరిస్థితికి తీసుకువచ్చారని, అప్పుల కుప్పలు చేసి పెట్టి విద్యా ఉపాధి కల్పించే పరిస్థితి లేదని,మాట ఇచ్చి తప్పని పార్టీ నరేంద్ర మోదీ ప్రభుత్వ మని కచ్చితంగా మోదీ ప్రభుత్వాన్ని మళ్లీమళ్లీ గెలిపి స్తామని ప్రజలు ఆదరణ చూపిస్తున్నార న్నారు.ఈ కార్యక్రమంలో గూడెపు జనార్దన్ రెడ్డి, చల్ల చంద్రమౌళి, మల్లోజ్ వెంకటేశ్వర్లు ,ఎండి రఫీ ,కూస రాజు ,గుడ్ల నరేష్, గుడిపాటి మనోహర్ రెడ్డి, జంగా కిరణ్ రెడ్డి, తిరుపతి రెడ్డి ,వడ్ల మహేందర్, ఏదునూరి వెంకన్న ,కోటగిరి రమేష్ ,శ్రీనివాస్, లక్ష్మణ్, వేణు, రమేష్ , ప్రదీప్, ప్రవీణ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్


**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్య మ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో శనివారం ముంద స్తుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జయంతుత్సవాలను ఆనందోత్సా హాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పిల్లలకు రూ.3 వేల విలువైన రాత (నోట్ బుక్స్) పుస్తకా లను అందజేశారు. వచ్చే వేసవి సెలవుల్లో హోం వర్క్ చేయడానికి వాటిని పిల్లలకు అందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఈర్ల సమ్మ య్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగి ంచాలని, ఆయన సమానత్వం కోసం పోరాడిన మహనీయుడని ఈర్ల సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపా ధ్యాయులు సురేష్ కుమార్, శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక

**సూర్య ధర్మారం**




ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవ త్సరం చదువుతున్న బైకని శరణ్య జాతీయస్థాయి ఫుట్ బాల్ అండర్ 19 పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సి పాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. నవంబర్ నెలలో 25 నుండి 27 వరకు మహబూబ్ నగర్ జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 15 నుండి 21 వరకు మణిపూర్ రాష్ట్రంలో ఇంఫాల్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటుంది ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి పతకం తీసుకురావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్ ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యా యులు బైకని కొమురయ్య మేకల సంజీవరావు విద్యార్థి తల్లిదండ్రులు అభినందించారు.

## తొలి తరం కమ్యూనిస్టు యోధున్ని కోల్పోయాం

**సూర్య ఎలిగేడు**



మంచి ఆదర్శ భావాలున్న కమ్యూ నిస్టు పార్టీ లీడర్ ను కోల్పోవ్వో యమని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మె ల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు.మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన సి పి ఐ నాయకుడు తానిపర్తి కాంతారావు కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించి,ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆదర్శ భావాలున్న కమ్యూనిస్ట్ నాయకుడని కొనియాడారు. ఆదర్శ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించడం గొప్ప విషయంగా చెప్పుకొచ్చారు. వారి త్యాగాలు, జీవిత విశేషాలు నేటి కమ్యూనిస్టు నాయ కులు ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. 30 ఏళ్ల పాటు సర్పంచ్ గా పని చేసి పెద్ద అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. గ్రామ అభివృద్ధికి నిధుల లేమి ఉన్న మౌళికవసతుల కల్పనా కు తొడ్పాటును అందించదన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ కార్య వర్గ సభ్యులు కలవేణ శంకర్, జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానం దం, మేకల దాస్, జిల్లా ఎ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి కడారి సునీ ల్,మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, నాయకులు తానిపర్తి మోహన్ రావు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

భారతీయ జనతా పార్టీని స్థాపించి 45 సంవత్స రాలు అయిన సందర్భంగా కరీంనగర్‌లో పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యని కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు కరీంనగర్‌లో వ్యవస్థ దినోత్సవ వేడుకల్లో భాగంగా 33వలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డివిజన్‌లో రచ్చబండ ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ



పథకాని అందిస్తున్న వాటా వివరాలను ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో పేద మధ్య తరగతి ప్రజలను మోసం చేస్తున్న విధానాన్ని వివరిస్తూ ఎండగట్టారు. అనంతరం డివిజన్‌లోని పోలీస్ క్వాటర్స్ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రపరిచారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి పరిశీలించి పరిశుభ్రత పనులు చేపట్టారు. విద్యార్థులకు ప్రతి రోజు అందిస్తున్న మధ్యాహ్నం భోజన వసతి, విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. వారికి అసౌకర్యం కలగకుండా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల పేరుతో పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేస్తుందన్నారు. అరకోరగా పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అన్యాయం చేస్తుందని తెలిపారు. రాష్ట్రం, కేంద్రంలో మోడి ప్రభుత్వం వస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల గురించి ఆలోచన చేసే ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం, త్యాగాలతో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్‌లో గావ్ చలో/ బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరులోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ



స్వామి దేవాలయ ప్రాంగణంలో, జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వా సుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయా రన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్‌ను అడుగుపెట్టనీయ వద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య పాల్గొన్నారు.

# జమ్మికుంటలో కాంగ్రెస్ నేతల రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 9,10,11,12,24వ వార్డులలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. అహింసా మార్గంలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తూ ఉన్నాయని ఆరోపిస్తూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్‌కు వ్యతిరేకంగా చేసిన వాక్యాలే ఇందుకు నిదర్శనం అన్నారు రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో గ్రామాలలో సామాజిక న్యాయం



ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్రను చేస్తున్నామని అన్నారు. రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించుకుంటూ వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి పి సి సి మెంబర్ సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి. కమిటీ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్,మానుపాటి సూర్య, పొనగంటి మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడెపు సారంగపాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, పట్టణ మహిళా అధ్యక్షులు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, పంజాల అజయ్, బుడిగే శ్రీకాంత్,పింగిలి రాకేష్,మాజీ కౌన్సిలర్లు సాయిని రమా కుమారస్వామి, పొనగంటి రాము,బిట్ల మోహన్ శ్రీపతి నరేష్, రావి కంటి రాజు పొనగంటి సారంగం, బొంగోని వీరన్న, ఏలగందుల స్వరూప శ్రీహరి, కుతాడి రాజయ్య,పతకాల అనిల్, మైస మహేందర్, వార్డ్ కమిటీ అధ్యక్షులు ముద్దమల్ల రవి, పొనగంటి విష్ణు, చిన్నింటి నాగేంద్ర దొడ్డే నవీన్ బుర్ర కుమార్ నయాం, కుతాడి తిరుపతి వార్డు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి

**-సిపిఐ పార్టీ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో రోడ్లపైనే ఆరబోసి అమ్ముకుంటున్న వడ్లను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించినారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మండలంలో వరి కోతలు మొదలయినాయి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఐకెపి, డీసీఎంఎస్, పిఏసిఎస్, సెంటర్లు మొదలు కాకపోవడంతో రోడ్లపైనే రైతులు వడ్లను ఆరబోసి ప్రవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారు ఇదే అదునుగా భావించి దళారులు రైతుల వద్ద నుండి ప్రభుత్వ రేటు కన్నా రెండు నుంచి మూడు వందలు తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. అలాగే తూకంలో కూడా మూడు కిలోల వరకు ఎక్కువ జోక్కుంటున్నారు. తూకంలో డబ్బులు విషయంలో రెండు రకాలుగా రైతు నష్టపోవాల్సి వస్తుంది కావున ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులు తక్షణమే



స్పందించి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి దళారుల దోపిడిని అరికట్టి రైతులను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ముత్త స్వామి సీనియర్ నాయకులు గుంటి అయిలయ్య, ముత్త మల్లయ్య, శ్రీశైలం కొమురయ్య, తిరుపతి, మేకల శ్రీనివాస్, గట్టయ్య, ఏఐటీయూసీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగినవి. జయంతికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకల్లో హనుమాన్ మారధారణ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**సూర్య బోయినపల్లి**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న అతి పెద్ద ఎత్తున జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బోయినపల్లి మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ పిలిపునిచ్చారు.బోయినిపల్లి మండలం గ్రామంలోని ముఖ్య కూడళ్లలో గోడలపై వాల్ రైటింగ్ రాసారు. రజతోత్సవ సభ విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని సూచించారు.అయన వెంట మండల మాజీ మండల కో-ఆప్షన్ మహ్మద్ అజ్జు, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, సీనియర్ నాయకుడు బోయిని రాజు ఉన్నారు.

## కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరిన హనుమాన్ భక్తులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సింగాపూర్ గ్రామం హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు పాదయాత్రగాశనివారం కొండగట్టు బయలుదేరి వెళ్లారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని జైశ్రీరామ్ నినాదంతో ఉత్సాహంగా వెళ్లడం జరిగింది.ఈ పాదయాత్రలో పాల్గొన్న స్వాములు చింతకుంట శ్రీనివాస్, మెరుపుల వెంకటేశం, నేగురి రవి, ముత్యాల నరేష్, చింతపంటి శ్రీనివాస్, వెంకటేష్, మల్లిపెల్లి ప్రశాంత్, గుర్రము శ్రీకాంత్, చింతకుంట జస్వంత్, పూదూరి శ్రీధర్, చందుర్తి హనుమాన్ సేవాసమితి సభ్యులు, నర్సింగాపూర్ హనుమాన్ సేవ సమితి సభ్యులు తరలి వెళ్లారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 9 గంటలకు జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్, స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ నిర్వహించారు.శక్తిపీఠమైన లక్ష్మి దేవి, సరస్వతి దేవి, లలితాదేవిల ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు అయ్యారు.మధ్యాహ్నం పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని కొనియాడుతూ అత్యంత భక్తిశ్రద్ధల మధ్య పల్లకిసేవ నిర్వహించగా అశేషభక్తులు అమ్మవారి నామస్మరణ లో నిమగ్నమై ఆటపాటలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఉంజాల్ సేవ నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా వీక్షించి తరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ఆశీర్వచనాలను అందజేసారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు.

# మున్నూరు కాపు సన్నాహాక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ఆదివారం జలవిహార్ హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు జరిగే మున్నూరు సన్నాహక సమావేశానికి మున్నూరు కాపులు అధిక సంఖ్యలో విచ్చేసి మున్నూరు కాపు సన్నహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ మున్నూరు కాపులను కోరారు. శనివారం మంకమ్మ తోటలోని మీకోసం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ ఈ నెల 13న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో



మున్నూరు కాపు సన్నాహక సమావేశాన్ని విజయవంతానికి మున్నూరు కాపులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. మున్నూరు కాపులు అందర్నీ సంఘటిత పరిచేందుకు, మే నెలలో జరిగే మున్నూరు కాపు గర్జన విజయవంతానికి పోస్టర్ ఆవిష్కరణ 33 జిల్లాల నుంచి వచ్చే అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి జాతీయ రాష్ట్ర ముఖ్య మున్నూరు కాపు కుల బాంధవులు హాజరు కావటం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెరకొండ సంతోష్ పటేల్, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వొంటెల రత్నాకర్, రాష్ట్ర కార్యదర్శి కొప్పుల అజయ్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, జిల్లా సమన్వయకర్త బొల్లం లింగమూర్తి, మంకమ్మ తోట మున్నూరు కాపు అధ్యక్షులు ముప్పిడి సునీల్, కుల బాంధవులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే రథోత్సవాలు, నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983-84 10వ తరగతి జమ్మికుంట జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల బాల్య మిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొంటున్నారని, గత 5 సంవత్సరాలుగా ఇల్లందకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు



సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగు రోజుల పాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూతను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత 5 సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని, ఈ క్రమంలో ఇల్లందకుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేయూతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న మాజీ జెడ్పి చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు, బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంకట రెడ్డి కోశాధికారి డి. సంపత్, ఎదులాపురం నరేందర్, ఆర్.సంపత్ కుమార్, గుండా సురేందర్, మట్ట వాసుదేవరెడ్డి, వట్టేపల్లి ప్రకాశ్, బత్తిని సాంబయ్య లతో పాటు బాల్యమిత్రుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర్ణమి యజ్ఞం

**సూర్య, కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగరంలోని సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పౌర్ణమి యజ్ఞం ఘనంగా జరిగింది. సముద్రాల రాజమౌళి- ప్రణీత రాణి, పసుల శశికాంత్- శ్రావణి, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్



యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ హనుమాన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు హనుమంతుడు యొక్క వీరత్వాన్ని, గొప్పతనాన్ని వివరిస్తూ యజ్ఞం గావించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, సమితి అధ్యక్షులు శ్రీ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ (వాసుదేవ హాస్పిటల్), రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య, కొత్తపల్లి**

ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో



మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పొన్నం సత్యనారాయణ గౌడ్ అందజేసినారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి పట్టణ మైనార్టీ సెల్ చైర్మన్ వికార్ అహ్మద్ ఖాన్, గడ్డం శ్రీనివాస్, బూస వీరు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, చొప్పదండి**

పౌర్ణమి సందర్భంగా చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక అభిషేకాలు, పల్లకీసేవా, అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. శనివారం నుండి ట్రస్టు సభ్యుల



విశేషమైన రోజులలో వారి పేరు మీదా గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఆలయ ట్రస్టు కమిటి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో బాగంగా మొదటి రోజు శనివారం మాదూరి శ్రీనివాస్-శ్రావణి, పెద్ది సత్యనారాయణ-కమల దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, దూస రాము కొంజర్ల రవి, కొత్తపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్ ట్రీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య, కరీంనగర్**

స్థానిక వాసుదేవ కాలనీ, ఆర్విన్ ట్రీ పాఠశాలలో ప్రీ ప్రైమరీ



చిన్నారులకు యూకేజీ గ్రాడ్యుయేషన్ డే అట్టహాసంగా జరిగింది. చిన్నారులు గ్రాడ్యుయేషన్ దుస్తులలో మురిపించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి.రమణ రావు, డైరెక్టర్ విజయలక్ష్మి హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల తొలి విద్యా ప్రయాణంలో ఈ ఘట్టం మర చిపోలేని స్మరణగా మిగులుతుంది అని పేర్కొన్నారు. డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులు తమ మొదటి విద్యా ప్రయాణం ఇక్కడి నుంచే మొదలవుతుందని తెలిపారు. చివరిగా విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లను అందజేశారు. పిల్లల బాల్యంలో తొలి విజయానికి వేదిక అయిన ఈ గ్రాడ్యుయేషన్‌డేలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో శ్రీరామ హాస్పిటల్‌లో శనివారం శరత్ మార్క్ విజన్, ఆర్కె ఆసుపత్రిలు నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. పలు రకాల టెస్టులు రాయితీపై నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ శ్రీకర్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ స్వామి రావు, డాక్టర్ రాజేష్, నంబి భరణి కుమార్, ముప్పే శ్రీనివాస్, సతీష్, నవీన్, తిరుపతి, దీపిక తదితరులు పాల్గొన్నారు.


## డాక్యుమెంట్లు పోయినవి

భుస్స విశ్వనాధం తండ్రి రాజయ్య అను నాకు చెందిన 200 చ. గజా లకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నం. 2365/2000 తేది. 05.01. 2025 తేదిన మా ఇంటి వద్ద నుండి జిరాక్స్ నిమిత్తం బయటకు వెళ్తుండగా మార్గమధ్యంలో పడిపో యినవి. కావున ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

ఇట్లు
**భుస్స విశ్వనాధం తండ్రి రాజయ్య**
ఇం.నెం. 2-1-16, రామమందిర్ వీధి
వేములవాడ, రాజన్న సిరిసిల్లా జిల్లా
తెలంగాణ -505302
**ఫోన్.నం.9246930100**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దిన పత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫౌండేషన్ అంతర్జాతీయస్థాయిలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ఇటీవల ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఐ.ఓ.ఎఫ్) ఢిల్లీ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలింపియాడ్ పోటీలలో కొత్తపల్లి



మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ ర్యాంకులను సాధించారు. ఇందులో భాగంగా 9వ తరగతికి చెందిన శక్తికిరణ్ శెట్టి, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్ట్‌లో అంతర్జాతీయ స్థాయిలో 2 వ ర్యాంకు మరియు 9వ తరగతికి చెందిన అర్హాన్ లతీఫ్, గణితం సబ్జెక్ట్ లో అంతర్జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించి ఆలిండియా సౌత్ జోన్ టాపర్లు గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. వీరితో పాటు 33 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్ట్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గ్రిడ్ టీచర్స్ గర్మకుర్తి ప్రదీప్, సంధ్యా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో ఘనంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నాణ్యత విద్యను అందించాలని, వారికి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే



విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని, విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షల్లో అగ్రగామిగా ఉంటారని చెప్పారు. పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘ఖని’లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

- అంబేద్కర్, గాంధీ వారసత్వాన్ని కాపాడుతున్న కాంగ్రెస్
- మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే కుట్రలు చేస్తున్న బిజెపి
- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం శనివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన జరిగింది. స్థానిక ప్రధాన చౌరస్తాలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ హాజరై మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు భారతదేశ స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా బహుజనుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పుకొచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటుందని, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను



ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ మహిళలకు సమాన హక్కుల గురించి మాట్లాడినప్పుడు, ఆర్ఎస్ఎస్ రాంలీలా మైదానంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అంబేద్కర్ మాత్రమే కాదు, గాంధీ వారసత్వం కూడా నేడు దాడికి గురవుతోంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 కంటే ఎక్కువ సీట్లు బిజెపి సొంతం చేసుకుంటే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేసిందని, కానీ అది జరగలేదని అన్నారు. కానీ, ఇది జరిగి ఉంటే, రాజ్యాంగం మారడమే కాకుండా, కరెన్సీ నోట్ల నుండి మహాత్మా గాంధీ చిత్రం కూడా తొలగించబడి ఉండేదని, అందుకే కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతోందని రాజ్ ఠాకూర్ వివరించారు. భారతదేశ జనాభాలో 90 శాతం మందికి వ్యతిరేకంగా బిజెపి కుట్ర చేస్తుందని, బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడం, ఆయనకు వ్యతిరేకంగా కుట్ర చేయడం అంటే భారత దేశంలోని 90 శాతం ప్రజల హక్కులను ఉల్లంఘించడమే అని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే చర్యలకు బిజెపి పార్టీ పాల్పడుతోందని, ఈ కుట్రలను ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటూ అక్కడున్న వారితో రాజ్ ఠాకూర్ ప్రతిజ్ఞ చేపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘ నాయకులు మహంకాళి స్వామి, రవికుమార్, తిప్పారపు శ్రీనివాస్, పాతపల్లి ఎల్లయ్య, తానిపర్తి గోపాల్ రావు, ముస్తఫా, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్, కొప్పుల శంకర్, యుగంధర్, సింహాచలం, లక్ష్మణ్ బాబు, యాకూబ్, చుక్కల శ్రీనివాస్, సాంబమూర్తి, గుమ్మడి రవి, ధూళికట్ట సతీష్, దాసరి విజయ్, ఉదయ్ కుమార్, కౌటం సతీష్, దశరథం తదితరులతోపాటు పాటు అధిక సంఖ్యలో నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రేక్షకులను “హే చికీతా” సినిమా ఆకట్టుకుంటుంది

- మే లేదా జూన్‌లో చిత్రం రిలీజ్‌కు సన్నాహాలు - సినీ దర్శకులు ధన్ రాజ్ లెక్కల

సూర్య జగిత్యాల ప్రతినిధి

సుందరకాండ మోషన్ పిక్చర్స్, అమరావతి మూవీ మేకర్స్ పథకంపై ధన్ రాజు లెక్కల దర్శకత్వంలో, గరుడ వేగా అంజి, అశోక్ ఆర్ఎన్ఎస్ నిర్మాణ సారథ్యంలో తెరకెక్కిన చిత్రం “హే చికీతా” అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని సినీ దర్శకుడు ధన్ రాజ్ లెక్కల తెలిపారు. శనివారం దర్శకుడు ధన్ రాజ్ సినిమా గురించి విలేకరులతో మాట్లాడుతూ వివరించారు. అభినవ్, దివిజా ప్రభాకర్, తన్మయి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా గ్రామీణ వాతావరణం నేపథ్యంలో సాగుతుందని వ్యవసాయం చేసే రైతుకు పెళ్లి చేసుకోవడానికి పిల్లనివ్వక పోవడం, వ్యవసాయాన్ని చిన్న చూపు చూడకూడదనే



కాన్సెప్ట్ తోపాటు ఫ్యామిలీ, ఎంటైర్టైన్మెంట్, యువత కు సందేశమిచ్చే రీతిలో చిత్రాన్ని రూపొందించామని దర్శకుడు తెలిపారు. కథ, మాటలు, పాటలు, సంగీతం, ఫోటో గ్రఫీ చిత్రనికి హైలెట్ గా ఉంటాయని ధన్ రాజ్ అన్నారు. చిత్ర నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ కార్యక్రమాలు హైదరాబాద్ స్టూడియోలో నడుస్తున్నాయనీ దర్శకుడు ధన్ రాజ్ లెక్కల అన్నారు. గరుడవేగా అంజి ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డారని, హేచికీతా సినిమాలో నటించిన నటీ, నటులు, సాంకేతిక వర్గానికి, చిత్ర షూటింగుకు సహకరించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, జగిత్యాల రూరల్, టౌన్ సీఐలు కృష్ణారెడ్డి, వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు చిత్ర యూనిట్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఐతే ఈ చిత్రంలో జగిత్యాలకి చెందిన జబర్దస్త్ అజయ్ ,మై విలేజ్ షో అంజిమమా,డ్యాన్సర్ రాకేష్, కొత్తపల్లి శ్రీను, సంధ్యారాణి,అలేఖ్య, రాపర్తి రవి, పోలీస్ మల్లయ్య, లెక్కల నారాయణల, మాణిదీప్ రావు, రఘులు అసిస్టెంట్ డైరెక్టర్లుగా అవకాశం లభించింది. సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, ఎడిటర్ బలగం మధు, కోర్యోగ్రాపర్ గా ఈశ్వర్ పెంటి వ్యవహరించిన హే చికితా సినిమాను మే లేదా జూన్ నెలలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోందని దర్శకుడు ధన్ రాజ్ లెక్కల తెలిపారు.





## ప్రమాదంలో మృతి చెందిన వారికి నడిచిపరహారం ఇవ్వాలి

-పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి

సూర్య, సెంటినరీ కాలనీ



పెద్దపల్లి జిల్లాలో ఇసుక లారీలు ఢీకొని రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి అని పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గాంచలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి పర్యటించారు. మొదటిసారిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు రావడంతో కోదాడ సతీష్, మత్స్యగిరి రాము, మట్ట శంకర్, జంగే పల్లి అజయ్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన బైక్ ర్యాలీ నిర్వహించి అంగన్వాడి సెంటర్‌ను మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వార్డు సభ్యుల నుండి ఎంపీ వరకు పోటీ చేసి గెలుపొందుతామని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను తెలంగాణలో బిజెపి గెలుపొం దిందని అలాగే ఎమ్మెల్యేగా 8 స్థానాలు గెలుపొందడం జరిగిందని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో ఇసుక మరియు నల్ల మట్టి అక్రమ రవాణా జరిగిన పట్టించుకునే నాథుడు కరువాయాడని అన్నారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు మంథనికి ఐటి తీసుకురావాలని పేర్కొన్నారు. మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మట్ట శంకర్ దండే లక్ష్మీనా రాయణ, మత్స్యగిరి రాము, జంగేపల్లి అజయ్, వడ్లకొండ తిరుపతి, మల్లారపు ఆరుణ్,భూపల్లి మొండయ్య, బర్ల రమేష్, బర్ల సదయ్య, సాగంటి లక్షణ స్వామి, కొమ్ము శ్రీనివాస్, అగ్గి శ్రవణ్, పిల్లి చంద్రయ్య, దండే రమేష్,పడాల కనకయ్య, అరికటి ఓంకార్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 18,19న ఆహ్వానిత హాకీ టోర్నమెంట్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఈనెల 18 మరియు 19న స్థానిక స్టేడియంలో 5ఏ సైడ్ ఓపెన్ ఆహ్వానిత హాకీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా హాకీ సంఘం అఫీషియేటింగ్ కార్యదర్శి మహమ్మద్ తారిక్ అలీ తెలిపారు.ఇట్టి టోర్నమెంటును కరీంనగర్ జిల్లా హాకీ సంగం సౌజన్యంతో హమీద్ 11 హాకీ, ఫిట్నెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు జిల్లాలోని క్రీడాకారులు అందరూ పాల్గొనవలసిందిగా కోరినారు. పాల్గొన్న క్రీడాకారులందరికీ ఉదయం సాయంత్రం భోజన సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు, విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడునని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 15లోగా మహమ్మద్ తారిక్ అలీ మొబైల్ నెంబర్ 7075667465 నందు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవలసినదిగా కోరినారు.

## రాజీవ్ యువ వికాస దరఖాస్తులు ఎంపిడివో కార్యాలయంలో అందజేయాలి

సూర్య, వీణవంక



రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, క్యాస్ట్ సర్టిఫికెట్ ప్రొఫార్మా, ఆన్‌లైన్ కాపీ జిరాక్స్‌లను ఎంపిడివో ఆఫీస్‌లో అందజేయాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ మీ గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న వారందరితో ఈ అప్లికేషన్లను ఎంపిడివో ఆఫీస్‌లో అందజేయాలని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ సంపత్

సూర్య, జమ్మికుంట రూరల్



జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ తిప్పారపు సంపత్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్, వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాసాడి కిషన్ రావు, నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్, వానరాశి జాన్, నాగారం ఉప సర్పంచ్ ప్రదీప్, యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది

సూర్య,వేములవాడ



వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రభుత్వ విప్‌కు ఆలయ కమిటి సభ్యులు,అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు. అనంతరం ఆది శ్రీనివాస్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎంతో పురాతన ఆలయం ఉండటం మన ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.

# సొమ్ము బీజేపీది సోకు కాంగ్రెస్ దా

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అధికంగా కేంద్రం నుండి వచ్చిన నిధుల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, సొమ్ము బిజెపి ది అయిన సోకు మాత్రం తమదే అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం పాల్గొన్నారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి శుభ్రపరిచారు. అనంత



రం కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. దళిత వాడలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 16 నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. నాయకులు పంజాల సతీష్, ఉయ్యాల నరేష్, ఉల్లి రమేష్,ఆళ్ళ తిరుపతి రెడ్డి, మామిడి రమేష్, ఉయ్యాల శ్రీధర్, ఉయ్యాల రాకేష్, మామిడి చేరాలు, గోపు శ్రీకాంత్, గొపు రాజు కుమార్, గొర్రె ఉదయ్ కుమార్, గుడెపు సాంబ శివ రెడ్డి, కొప్పుల రామన్న, పంజాల చమన్, జిన్నా నర సింహ రెడ్డి, బొల్లోజు బిక్షపతి, తిప్పని రమేష్, తిప్పని శ్రీనివాస్, మామిడి సంతోష్ గోపూ కొమురయ్య, దేశిని రాజు, బాలసాని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్ రావు,హన్మంత్ రెడ్డి,ఎం డి.యాకూబ్, పబ్బా శివానందం,విజయలక్ష్మి తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని సారంగపూర్, మెట్పల్లి, మేడిపల్లి, కథలపూర్, గొల్లపల్లి, వెల్కటూర్ మండలాలకు చెందిన ఆ కొడుకు లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై హరి అశోక్ కుమార్



అవగాహన కల్పించారు. ఈ కౌన్సెలింగ్ లో మెట్పల్లి మండల కేంద్రానికి చెందిన నిజామాబాద్ లో పనిచేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగి గంజాల నరేశ్,మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సందల భూమయ్య, కథల పూర్ మండల కేంద్రానికి చెందిన చిలుకల వేణు గోపాల్, సారంగపూర్ మండల కేంద్రానికి చెందిన గంగాధర్, వెల్క టూర్ మండల కేంద్రానికి చెందిన జాగర్ల భాస్కర్,గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాపల్లి మోహన్ జగిత్యాల పట్టణం లోని కల్ముల ప్రభాకర్ లు ఉన్నారు. కన్న కొడుకులు తల్లిదండ్రులను పోషించక నిరాదరణ కు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష, జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని,కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని, కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్,ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చి ఆ వృద్ధ తల్లి దండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

### కర్ర పత్రం విడుదల చేసిన రామగుండం

## ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**




జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై కర్ర పత్రం విడుదల చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఇరికి మహేష్ రచన చేసిన జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపలి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ & పిసిసి & డిసిసి ఆదేశాల మేరకు గ్రామ, గ్రామంలో రాజ్యాంగం గొప్ప తన గురించి రాజ్యాంగ మార్పు చేస్తాం అని బీజేపీ ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రజలకు తెలియజేసే, ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య గురించి, రాజ్యాంగ గురించి, ప్రశ్నించిన లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని అర్బన్ నక్సల్స్ అని ముద్ర వేయడం వలన దేశ ప్రధాన సమస్య లను ప్రక్క దారి పట్టించడం బీజేపీ ప్రధాన ఎజెండాతో ముందుకు పోతుంది ఈ కర్ర పత్రం లోతదితర అంశాలపై చర్చలు చేయడం దీని ప్రధాన లక్ష్యం. కార్యక్రమంలో గుండేటి రాజేశ్, రాజిరెడ్డి, శంకర్ నాయక్, చక్రపాణి, శంకర్, రాములు, రాజు, కిషన్, తిరుపతి రెడ్డి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో సేవలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకం ద్వారా సబ్సిడీ రుణాలకు సంబంధించి మీసేవ ద్వారా ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సెలవుల్లో కూడా సేవలు అందించారు. శనివారం దరఖస్తుదారులు ఇచ్చిన అప్లికేషన్స్ ను ఉదయం నుంచి సాయంత్రం వరకు తీసుకున్నారు. ఈ నెల 14 వరకు గడువు ఉండటం వల్ల సెలవు దినం అయిన ఆదివారం కూడా ప్రజలకు అందుబాటులో వుండి దరఖాస్తు ఫారంలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడివో కొప్పుల శ్రీనివాస్ తెలిపారు.

### అంజన్న నామస్మరణతో కిటకిటలాడిన ఆలయాలు

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**సూర్య కోరుట్ల రూరల్**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలోని హనుమాన్ ఆలయాలలో ఉదయపూర్వమే స్వామివారికి పంచామృతలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి, చందనంతో స్వామివారి ని శోభితంగా అలంకరించి వేదమంత్రో చారణలతో ఆంజనేయ అష్టోత్తర నామాలతో ఆంజనేయ స్వామికి అర్చకులు పూజలు నిర్వహించారు, భక్తులు ఉదయపూర్వమే స్వామివారి దర్శనానికై భక్తులు బారులు రులు తీరారు, భక్తులు స్వామి వారికి ప్రీతికరమైన వడమాలలతో స్వామి వారిని అలంకరించి మొక్కులను చెల్లించుకున్నారు, హనుమాన్ దీక్ష స్వాములు భజనలు భక్తి గీతాలతో స్వామివారిని వారి వారి గ్రామాలలో ఊరేగింపుగావించారు, కంకర్య దాతలకు ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిఒచి స్వామి వారి శేష వస్త్రాలను అర్చకులు సమర్పించారు, అన్నదానాం నిర్వహించారు, గ్రామాలలో ఏ మూల చూసిన జైశ్రీరామ్ జై జై హనుమాన్ భక్తినిదానాలతో ఆధ్యాత్మిక శోభ తో వీదులు పులకించిపోయాయి, ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక పూజలు

**సూర్య మెట్పల్లి**



హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని గండి హనుమాన్ దేవాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయన వెంట దేవాలయ కమిటీ చైర్మన్ ఏనుగు రామానుజం రెడ్డి,సంతోష్ రెడ్డి, సత్య నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతీ, కల్లెడ గంగాధర్, ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,జీదుల శ్రీలోక్ పాల్గొన్నారు.

### రాఘవపట్నంలో ఘనంగా

## చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని గుండు ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి పూలమాలలతో అలంకరించారు. అంతకుముందు అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ దీక్ష పరులు భక్తులు జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో ఆలయం మారుమో గింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలోని గుండు ఆంజనేయ స్వామి వారి ఆలయం లో ప్రతి సంవత్సరం ఘనంగా చిన్న హనుమాన్ జయంతి వేడుకలు జరుపుతున్నామన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కోరుకున్న కోరికలు తీరుతున్నందున భక్తుల రద్దీ ప్రతి సంవత్సరం పెరుగుతున్నారు. జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీ గుండు ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు దీక్షపరులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీ...క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్...

### - రెండుగంటల తర్వాత బయటకి..తప్పిన ప్రాణాపాయం..

**సూర్య మెట్పల్లి**



జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో రెండులారీలు ఢీకొన్న ఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కరీంనగర్ వైపు నుంచి నిజామాబాద్ వైపు వెళుతున్న గ్రానైట్ లారీ, నిజామాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న ట్రాన్స్పోర్ట్ లారీ లు పట్టణంలోని ఎస్సారెస్పి కాల్వ బ్రిడ్జి పై ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో గ్రానైట్ తరలిస్తున్న లారీ డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కుపోయాడు. స్థానికులు, పోలీసులు ల సహాయంతో సుమారు రెండు గంటలు శ్రమించి కేబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ ను బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ కు కాలు విరిగినట్లు సమాచారం ఘటన స్థలాన్ని డిఎస్పి ఏ రాములు సందర్శించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో ఎస్సై లు కిరణ్ కుమార్, అనిల్, రాజు నాయక్ లు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల మంత్రోత్సవాలతో స్వామి వారికి 54 కలిశాలతో ఘనంగా అభిషేకాన్ని నిర్వహించారు. జయంతి ఉత్సవానికి హనుమాన్ మాల ధార స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సీతమ్మను కనుగొన్న ఆనందం లో హనుమంతుడు అశోక వనాన్ని ధ్వంసం చేసి,రావణ సైనికులను హతమారుస్తాడని,అనంతరం రావణాసురుని సైన్యం హనుమంతుని తోకకు నిప్పంటించగా ఆ తోకతో హనుమంతుడు సగం లంకను దహనం చేయగా హనుమంతుడు రావణ సైన్యంపై విజయం సాధించినందుకు గుర్తుగా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజును హనుమంతుని విజయోత్సవంగా,జయంతిగా హను మాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపడుతారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,ధర్మకర్తలు రాయిళ్ల ప్రభాకర్,ఓజ్జాల రాజిరెడ్డి,నోముల జ్యోతి,సందేల గణేష్,కల్లెడ రాజు,సిర్ప మణిదీప్,మనోజ్, అర్చకులు మునుగోటి భరత్ శర్మ,సాయి,సుధీర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి చౌరస్తా వద్ద శనివారం ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు స్థలం పరిశీలన చేశారు.మహానేత బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం అని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ముందు తరాలకు ప్రేరణగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ నిబంధనల క్రమంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ మనందరిపై బాధ్యత ఎంతైనా వుంది

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి



**సూర్య, ఇల్లంతకుంట**

రాజ్యాంగ పరిరక్షణ కు మనందరి పై బాధ్యత ఎంతైనా వుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని కందికట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత, మండల ఇంచార్జి సూర దేవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవీదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో మండలం లోని మాజీ ఎంపిపి లు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి వెంకటీ,గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్, మాజీ ఎంపిటిసి కిషోర్, మున్నూరు కాపు సంఘం మండలం అధ్యక్షులు యాస తిరుపతి, నాయకులుకలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరంకాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు.నవ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపణలు చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటిలకు అమలు చేస్తూ, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు తీస్తూందన్నారు.ఈ కార్యక్రమంలో బైరెడ్డి మహేందర్ రెడ్డి,మహిళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, మైనార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి జమాల్, యాస తిరుపతి, కిషోర్ గౌడ్, అమర్ గౌడ్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిగుళ్ల విజయ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్

**సూర్య, ఇల్లంతకుంట.**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అన్న అనిల్ కుమార్ కోరారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోవటానికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజులు తరబడి ఇబ్బంది పడుతూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇప్పటికే లక్షల మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే నిరుద్యోగ సమస్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేని వారు ఎంత ఉన్నారని అర్థమవుతుందన్నారు. నిరుద్యోగులకు దాదాపు పది రోజులైనా గాని ధ్రువీకరణ పత్రాలు రావడంలేదని ఇదేమిటని తహసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని, సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలన్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు. కొన్ని బ్యాంకుల కి ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్త బ్యాంక్ అకౌంట్ లు తీయడానికి సమయం పడుతుందని దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తహసిల్దార్ కార్యాల యాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తరచూ సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు వరుసగా మూడు రోజులపాటు బ్యాంకు సెలవుల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యలన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇంకో వచ్చే వారం రోజులపాటు దరఖాస్తు తేదీని పొడిగించాలని కోరారు.



# భారతీయ జనతా పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

## - మండల ఇంచార్జ్ మార్త సత్తయ్య

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో వీర్నపల్లి మండల కేంద్రంలో క్రియ శిలా సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ వీర్నపల్లి మండల ఇంచార్జ్ మార్త సత్తయ్య హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..రాష్ట్రంలో అభివృద్ధి నరేంద్రమోదీ నిధులతోనే జరుగుతుందని,రేషన్ బియ్యం పంపిణీ కేంద్రమే ఇస్తుందని వారు అన్నారు. EGS నిధుల ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు కేంద్ర ప్రభుత్వం మే ఇస్తుందని,రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని తెలిపారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయానికి నాయకులు అందరూ కూడా సమిష్టిగా కృషి చేయాలని వారు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి, బీజేవైఎం మండల అధ్యక్షులు బండారి మహేష్ ,సీనియర్ నాయకులు బట్టు పీర్య ,మాలోత్ ప్రకాష్, బోనోత్ శ్రీనివాస్, పోతారం నరేష్, భూక్య రమేష్ ,తౌటు గోవర్ధన్ ,మహేందర్, దేవరాజు, తిరుపతి, సాయి, క్రియాశీల సభ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ శాలకు రాలేదని...విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

## - చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్

**సూర్య గంభీరావుపేట**



పాఠశాలకు ఎందుకు రాలేదని విద్యార్థిని ఉపాధ్యాయుడు చితకబాదాడు. ఈ సంఘటన గంభీరావు పేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. విద్యార్తిని తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలకేంద్రం లోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన మంద రమేష్ –జ్యోతిల కుమారుడు లవన్ సాయి మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయం ప్రైమరీ పాఠశాలలో విద్యార్థి లవన్ సాయి 1వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం స్కూలుకు ఎందుకు రాలేదని ఉపాధ్యాయుడు దేవరాజ్ శనివారం విద్యార్థిని వీపు మీద చితక బాదాడు. దింతో ఎర్రగా వాతలు వచ్చాయి.తల్లిదండ్రులకు విషయం తెలవడంతో పాఠశాలకు వెళ్లడంతో ఉపాధ్యాయుడు అక్కడ నుండి వెళ్లిపోయాడు. ఉపాధ్యాయుడు దేవరాజు పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఏంఈఓ సంటి గంగారాం ను వివారణ కోరగా ఉపాధ్యాయుడు కొట్టడంపై డీఈఓ కు నివేదిక పంపిస్తామని తెలిపారు.

# క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

## - ఇల్లంతకుంట మాజీ ఎంపిటిసి. ఓగ్గు నర్సయ్య యాదవ్


**సూర్య, ఇల్లంతకుంట**



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఇల్లంతకుంట మాజీ ఎంపిటిసి వొగ్గు నర్సయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేటంద్రంలోని యువత ఏర్పాటు చేసిన “టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రథమ విజేతలకు,ద్వితీయ జట్టుల బహుమతుల ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని బహుమతులను అందజేశారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయాణించాలని, చేడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్, ఆన్ లైన్ గేములకు దూరంగా ఉండాలని, అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.అనంతరం ఫైనల్ మ్యాచ్ విజేతగా నిలిచిన ఎలుగందల జట్టుకు మొదటి బహుమతి యువజన సంఘం అధ్యక్షుడు ఉప్పల అమరేందర్ రూ.20 వేల నగదును అందజేశారు. టోర్నిలో రన్నర్ గా నిలిచిన తంగళ్ళపెల్లి జట్టుకు రూ.10 వేల నగదు ను మాజీ ఎంపిటిసి వొగ్గు నర్సయ్య అందజేశారు.బహుమతులను , షిల్డ్ లను స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు అందజేశారు.ఈ కార్యక్రమంలో కూనబోయిన బాలరాజు, కొత్తశ్రీనివాస్ రెడ్డి, గోడుగు నర్సయ్య , అంతగిరి వినయ్ , తిప్పారపు శ్రవన్, గౌతమ్, వ్యాఖ్యత రాకం సుమన్, నిర్వహకులు దాసరి జనార్ధన్, యాససన్నీ, నిఖీల్, బాబు క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట మోడల్ స్కూల్లో ముందస్తుగా డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు


**సూర్య, ఇల్లంతకుంట**




మండలం లోని రహీంఖాన్ పేట మోడల్ స్కూల్లో నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ముందస్తూగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ జి. గంగాధర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవన ప్రయాణం లో ఎదుర్కొన్న సంఘటనలు, ఆయన సాధించిన విజయాలతో ప్రపంచ మేధావిగా గుర్తింపబడ్డారని వివరించారు.జై భీమ్, జై భీమ్ అని నినాదాలు చేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యపాకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# చందుర్తిలో గావ్ చలో-బస్తి చలో అభియాన్

**సూర్య చందుర్తి**



భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం చందుర్తి మండలకేంద్రంతో పాటు మండలం లోని వివిధ గ్రామాలలో మండల బీజేపీ శ్రేణులు శనివారం రోజున లిగావ్ ఛలో/బస్తీ ఛలో అభియాన్‌లి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, సం క్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చందుర్తి ఇంచార్జి గా బీజేపీ మండల అధ్య క్షులు మొకిలే విజేందర్, బండపల్లి ఇంచార్జిగా మండల బీజేపీ కార్య దర్శి శిరిడి మల్లేశం, కొత్తపేట ఇంచార్జి గా చిర్రం తిరుపతి, అనంతపల్లి ఇంచా ర్జిగా మండల యువమోర్చ అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్ లు గా కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచేట్టి రాకేష్, సీనియర్ నాయకులు చిలుముల హన్మయ్య చారి , బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయులు అరెస్ట్

**సూర్య బోయినపల్లి..**



మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులో గల మానేరు వాగు యందు పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులు పేకాట ఆడుతున్న పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై పృథ్వీధర్ గౌడ్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఆరు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 8200 నగదు ,ఆరు సెల్ ఫోన్లు, రెండు బైకులు పోలీసులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లుఎస్ఐ పృధ్వీధర్ గౌడ్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తెలంగాణలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించింది

## - భవిష్యతంతా బిజెపిదే - బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు ఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బూత్ కమిటీ సమావేశం నిర్వహించి, బిజెపి జెండాలతో కార్యకర్తలతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కుల పెద్ద మనుషుల ఇళ్లను సందర్శించి సమావేశం నిర్వహించారు. వీటితోపాటు అంగన్వాడి సందర్శన హనుమాన్ దేవాలయంలో స్వచ్చత కార్యక్రమం నిర్వహించారు.



ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని నిలువరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు, ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు (ఎన్డీఏ)లో కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వారోత్సవాల మండల కన్వీనర్ మట్ట పవన్ రెడ్డి, కనగర్తి ఇంచార్జి ఉప్పు దుర్గయ్య,ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు, బండి రాజు, మట్ట అరవింద్ రెడ్డి, బండి ఐలయ్య, బుర్ర మల్లయ్య,కంచం సుధాకర్, రామంచ సంపత్, మట్ట ప్రణీత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయ దేవాలయ నిర్మాణం కై విరాళాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నిర్మాణం చేస్తున్న శ్రీ రామాంజనేయ దేవాలయం కొరకు భక్తులు వారి వారి విరాళాలను ఆలయ కమిటికి అందజేశారు. కాగా కోటోజు భూశంకరచారి రూ. 20,016, కనుకం ప్రమీల కుమార్ రూ.5,016, లోకిని శ్రీనివాస్ తండ్రి ఓదెలు రూ.5,016, అర్సం సమ్మక్క తండ్రి పర్వతాలు రూ.5,016, కొమ్మిడి రాంరెడ్డి తండ్రి ఎర్ర నరసింహ రెడ్డి రూ.50,016, అలాగే మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల శేఖర్ రెడ్డి రూ.10,016, కోట సుధాకర్ రెడ్డి రూ.10,016 రూపాయలు విరాళం అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలందరికి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ఎపిఎ నూతన ప్రాజెక్టు ఆఫీసర్‌కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనికి నూతనంగా వచ్చిన ప్రాజెక్టు ఆఫీసర్ ప్రవీణ్ వి.ఫెటింగ్ ని ఏఐటియుసి నాయకులు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఏఎల్పి గనిలో కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరగా, దానికి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రవీణ్ వి ఫెటింగ్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి రావు, సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రెటరీ మందల రామ చంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కందికట్ల, సమ్మయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ డి టి రావు, జీఎం కమిటీ మెంబర్, భాస్కర్ రాజు, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రెటరీ రాజష్, మైన్స్ కమిటీ సభ్యులు నరసింహారావు, చంద్రశేఖర్, సలీం, రవీందర్ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అన్ని హనుమాన్ మందిరంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద బొంకుర్ గ్రామ పరిధిలో ఉన్న దస్తగిరి పల్లె హనుమాన్ మందిరంలో భక్తులు భక్తి శ్రద్ధలతో హెూమాలు చేసి హనుమాన్‌ను పూజించారు. హనుమాన్ మాలధారణ స్వాములు జై హనుమాన్ అంటూ నినాదం చేస్తూ జై శ్రీరామ్ అని బైక్ పై ర్యాలీ నిర్వహించి సాయంత్రం శోభా యాత్ర చేశారు. అనంతరం హనుమాన్ మందిరాల వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సత్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని పట్టణ పద్మశాలి సంఘం నాయకులు,అంబేద్కర్ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవలే జరగగా ఇందులో విజయం సాధించిన కార్యవర్గ సభ్యులను పట్టణ పద్మశాలి సంఘం నాయకులు సాల్వాలతో ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ సంఘాల నాయకులు, సిరిసిల్ల మజీద్ కమిటీ సభ్యులు నూతన పాలకవర్గా సభ్యులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి మండల సత్యం,ఉపాధ్యక్షులు డాక్టర్ బాలయ్య, మోర రవి,అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు కత్తెర దేవదాస్, ఆవునురి వెంకట్ రాములు, మజీద్ కమిటీ అధ్యక్షుడు షమీ,మాజీ అధ్యక్షుడు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్న హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో చిన్న హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు అన్నదన కార్యక్రమాలు నిర్వహించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని హనుమాన్ దేవాలయాల్లో చిన్న హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో ఈ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని పెద్ద బజార్,పద్మా నగర్ వెంకంపేట, సుందరయ్య నగర్, బివై నగర్ సర్దార్ నగర్ శాంతినగర్ విద్యానగర్ హనుమాన్ దేవాలయాల్లో నేటి ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్ష దారులు భజనలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. వేలాది మంది భక్తులు తరలివచ్చి హనుమాన్ కృపకు పాత్రులు అయ్యారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు తరలిరండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఈనెల 14న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు కత్తెర దేవదాస్ తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కత్తెర దేవదాస్,లింగంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపు నిచ్చారు. కొన్ని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని అట్టి వారిపై రాజద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారూ కోరారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘాల నాయకులు ఆవునూరి వెంకట్ రాములు,తంగళ్ళపల్లి దేవయ్య,కత్తెర వరుణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రత్యేక పూజలు

**సూర్య, హుజురాబాద్**



హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఆలయ ఉద్యోగులు ప్రత్యేక స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని ఆయన స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గందె శ్రీనివాస్, శ్రీధర్, విడపు అనురాగ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పలనర్సింగాపూర్‌లో బస్తీ ఛలో అభియాన్

**సూర్య, హుజురాబాద్**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని శనివారం బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్‌లో జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం కృషి చేస్తున్న బిజెపిని సిఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తూ, బ్రిటిష్ వాళ్ళ కంటే బిజెపి ప్రమాదకరమని వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దేశాన్ని దోచుకున్న బ్రిటిష్ వాళ్లు సిఎం రేవంత్ రెడ్డికి గొప్పవాళ్లుగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్, రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు విసుగు వచ్చిందని, భవిష్యత్తులో ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను అడుగుపెట్టనీయద్దనే కృత నిశ్చయానికి ప్రజలు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు యాళ్ల సంజీవ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, యాళ్ల లీల, బొడ్డు మహేష్, గంగిశెట్టి ప్రభాకర్, పోతుల సంజీవ్, తూముల శ్రీనివాస్, రావుల వేణు, కొమురయ్య, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, వెంకటేష్, చంద్రమొగిలి, ఐలయ్య, పడారి అనిల్, గోస్కుల శ్రీనివాస్, అజయ్, రంజిత్, యాళ్ల రాజు, అనిల్, తాళ్లపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్లో బీజేపీ నాయకుల బస్తీ బాట

**సూర్య కరీంనగర్**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పుర్రస్కరించుకొని శనివారం కరీంనగర్‌లోని 45వ డివిజన్‌లో బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. బీజేపి 45వ డివిజన్ నాయకులు వాసాల అఖిల్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సర్దార్ బల్‌బీర్ సింగ్, బీజేపీ 45వ డివిజన్ శక్తికేంద్రం ఇంచార్జి బొడ్డు అశోక్ కుమార్‌లు డివిజన్ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల చదువు, వారికి అందజేస్తున్న ఆహారం, ఆహార నాణ్యత, అంగన్‌వాడీలో ఉన్న వసతులు, అలాగే గర్భిణీ స్త్రీలకు ఇచ్చే కోడిగుడ్లు, పాలు, బాలామృతం తదితర విషయాలను అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ బూత్ అధ్యక్షులు పగడాల సందీప్, బీజేపీ కార్యకర్తలు కుమ్మరి దినేష్, చింతల ఇందర్, పసికంటి వేణు తదితరులు పాల్గోన్నారు.

## రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**సూర్య కరీంనగర్**




సమానత్వం మతాన్ని అనుసరించే స్వేచ్ఛకు భంగం కలిగించే రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డ్ సవరణ చటాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రోజున జాతీయ సమితి పిలుపు మేరకు సిపిఐ ఆధ్వర్యంలో కామన్ చౌరస్తా లో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, కిన్నెర మల్లక్క నాయకులు సత్యం, కూన రవి,యం ఏ బేబీ, ఆశీనా ఖాన్, సఫిన్ సుల్తానా, సాహిమ్ బేగం, రజియా, కాజామియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## - మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం
## - మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ
## - మహిళా ప్రాంగణంలో ఈ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీ లోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని కోటీశ్వరులు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగో లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటివి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఈ ఆటో డ్రైవింగ్లో మహిళలకు శిక్షణ ఇచ్చి వారు ఆటో కొనుగోలు కోసం పెట్టుబడి సాయం చేస్తూ ఉపాధి మార్గాన్ని చూపిస్తామని అన్నారు. ఈ ఆటోలను పైసా ఖర్చు లేకుండా నడుపుకోవచ్చని, తద్వారా రోజు వారి ఆదాయం సంపాదించవచ్చని అన్నారు.



ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. జీవన ప్రమాణానికి, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం అవసరమైన ఈ రోజుల్లో స్వయం ఉపాధి మహిళలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు.రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ ఇంతకుముందు మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇచ్చే వారమని అన్నారు. మహిళలు విభిన్న రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామని తెలిపారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జైభారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ప్రాంగణం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర పాల్గొన్నారు.

# వీర హనుమాన్ జ్ఞాన గుణ సాగర జై బోలో అంజన్న

## - వైభోపేతంగా అంజన్నజయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**

హనుమాన్ జన్మ దినాన్ని పురస్కరించుకుని కాల్వగడ్డ పురాతన రామేశ్వరాలయం లోని వీర విజయ హనుమాను మంతుడికి భారతీయ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలుఆలయ అర్చకులు పాలెపు రాజేశ్వర శర్మ వైదిక నిర్వహణలో వీర విజయ హనుమాన్ పంచామృత అభిషేకాలు చందన గోష్టితో ప్రత్యేక అలంకరణలతో వేదమంత్రాలు శ్రీ ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, తమలపాకు మాలలు, వడమాలలు, 11 రకాల నైవేద్యాలతో శోభమానంగావిశేష పూజలు నిర్వహించారు, కంకర్య దాతలు పాల్గొని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు



అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అధ్యక్షులు పిట్ట పరంధం, ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంభేరి సత్యనారా యణ, కోశాధికారి ఎక్కల దేవి గోపాల్ సలహాదా రులు ఎంబెరి అమర్నాథ్, సంకు మనోహర్, గుడిసె శ్రీనివాస్ ఆకాష్ మహిళలు భక్తులు పాల్గొన్నారు హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా మన 30వ వార్డులో గల సంకట విమోచన దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వార్డు ఇంచార్జ్ ఏంబేరి సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నాయకులు గంగాధర్ గణేష్ రాకేష్ రెడ్డి అజయ్ ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ అభివృద్ధి నిధులకై ఎమ్మెల్సీ,బీజేపీ ఇంచార్జీ లకి వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజిపేట్ గ్రామంలో గల శ్రీరామ ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్సి ఎల్.రమణ,జిల్లా బిజెపి పార్టీ ఇంచార్జ్ భోగ శ్రావణి లకు రామాజిపేట్ ఆలయ పాలకమండలి సభ్యులు,నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ తన నిధులు,బిజెపి ఇన్చార్జ్ శ్రావణి,ఎంపీ అరవింద్ సహకారం తో నిధుల మంజురు చేస్తామని స్పందించినట్లు,పాలక మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోలరాజు,మాజీ ఎంపీటీసీలు ఆకుల మహేష్,బొమ్మకంటి మురళీధర్, అనుపురం సత్యం గౌడ్,బెజ్జంకి మోహన్,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావ్,నాయకులు జి.మోహన్ రెడ్డి,సుధీర్ రెడ్డి,రాజేందర్, శ్రీనివాస్, గంగారెడ్డి,లింబయ్య,బి.మోహన్ రెడ్డి,విజయ్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### డాక్టరేట్ అందుకున్న కళాకారునికి కళాశ్రీ సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



దళిత బంధు, రాజకీయ విశ్లేషకుడు, గాయకుడు డాక్టర్ పేట భాస్కర ఇటీవల డాక్టరేట్ అందుకుని శనివారం జగిత్యాల కు విచ్చేసిన సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. డాక్టర్ పేట భాస్కర్ కళా రంగానికి, రాజకీయ రంగంలో అందిస్తున్న సేవలు ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కళాశ్రీ గుండేటి రాజు కొనియాడారు. డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల ప్రాంత వాసుల ఆదరాభిమానాలు వేల లేనివని మీ ప్రోత్సహం నాకు మరింత భాద్యతను పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలె శంకర్, దుమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



హనుమాన్ చిన్నజయంతి వేడుకలను కోరుట్ల నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్ లో గల ఆంజనేయ స్వామి, వేములవాడ రోడ్ లో గల హనుమాన్ దేవాలయం, ప్రకాశం రోడ్ లోని సత్య అభయాంజనేయ స్వామి,ఆనంద్ నగర్ లోని పంచముఖ హనుమాన్ దేవాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకలు, అర్చనలు చేశారు. కాగా ఆలయాలను మామిడి,కొబ్బరి ఆకులు, పూలతో, వేయ్యి ఎనిమిది వడలతో అందంగా అలంకరించారు.కాగా ఆంజనేయ స్వామి ఆలయాలు శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి.ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్,కోరుట్ల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పావని, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమిది పవన్ లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.హనుమాన్ జయంతి ఉత్సవాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య,అర్చకులు పాలేపు రాముశర్మ,ఉద్ధంటి శ్యామ్ సుందర్, శ్రీధర్, శ్రీకాంత్, ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.


## మజ్జిగ పంపిణీ..

**సూర్య మెట్పల్లి:-**

హనుమాన్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని గోల్ హనుమాన్ దేవాలయం కు పూజలు నిర్వహించేందుకు వచ్చే భక్తులకు ఇండియన్ టైగర్స్ యూత్ (ఐ టి వై) సభ్యులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మాన్ని వైద్యుడు అమరేశ్వర్, బీజేపీ నాయకులు మార్గం గణేష్ లు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో గాజ రాజారెడ్డి, గుండు గోపాల్, కుడుకల రఘు, హన్మంతు, రణధీర్, కిషోర్, రాము, వినీత్, ప్రశాంత్, మణి, నేఫి, రాహుల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ లలితాంబిక శక్తిపీఠంలో వైభవంగా దివ్య పుష్పయాగం

**సూర్య,రాయికల్**



పౌర్ణమిని పురస్కరించుకొని రాయిక ల్లోని శ్రీ లలితాంబిక శక్తిపీఠంలో శ్రీ రామకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ లలితాంబికకు దివ్య పుష్పయాగాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు.వేలాది సువాసనగల రంగు రంగుల పుష్పాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.శ్రీమహాలక్ష్మీ గణపతి,గాయత్రీ మ్మవారికి, శివలింగంకు, పంచముఖ ఆంజనేయ స్వామికి, దక్షిణామూర్తి, దత్తాత్రేయ స్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పుష్పయాగంలో భాగంగా శ్రీ లలితాంబికా దేవికి వివిధ రకాల పుష్పాలతో కన్నుల పండువగా పుష్ప యాగం నిర్వహించారు.పుష్ప యజ్ఞం అనేది శ్రీ లలితాంబికా దేవికి అంకితం చేయబడిన ఒక గొప్ప పుష్ప సమర్పణ కార్యక్రమమని శ్రీరామకృష్ణ గురూజీ ఉద్భోదించారు.ఈ పవిత్ర ఆచారం దైవతల్లికి పూర్తిగా లొంగిపోవడాన్ని సూచిస్తుందన్నారు.ప్రతి పువ్వు హృదయపూర్వక ప్రార్థన,ప్రగాఢ కృతజ్ఞతను సూచిస్తుందని తెలిపారు. లలితామ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు.అనంతరం పుష్పయజ్ఞం కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగాధర్,సుభాష్ రాజ్,భాగ్య లక్ష్మి,లింగారెడ్డి,లక్ష్మి నారాయణ మహిళలు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

### దీక్షపరులకు అరటి పండ్లు వాటర్ బాటిల్ పంపిణీ చేసిన యువకులు



**సూర్య మల్యాల**

మల్యాలమండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన యువకులు శనివారం హనుమాన్ దీక్షపరులకు అరటి పండ్లు వాటర్ బాటిల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గుండోజు చందు చారి మల్లేశం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# దుబ్బరాజన్న ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లోతో పాటు పెంబట్ల కోనాపూర్ గ్రామంలో చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం అను బంధం బక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామి వారి మూల విరాట్టుకు సింధూరం లేపనం, జిల్లేడు పూల దండలు, తమలపాకు, వడ దండలతో చూడముచ్చటగా అలంకరించారు, ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకం, సామూహిక చాలీసా దండకం పారాయణం, తీర్థప్రసదాలు, అన్నదానం కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం కొండగట్టుకు ఇరుముడి కట్టుకొని అంజన్న స్వాములు అట పాటలతో డిజే చప్పుళ్లతో నృత్యలు చేస్తూ స్వాములు అంగరంగ వైభవంగా శోభయత్ర నిర్వహించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారిని సాగానంపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వడ్లూరి అనూష, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య మాజీ ఎంపీపీ కోలా జెమునశ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, సరళ, మాజీ వైస్ ఎంపీపీలు కొండ్ర రామచంద్రారెడ్డి, సురేందర్, మాజీసర్పంచ్‌లు బొడ్డు పెల్లి రాజన్న, ఆకుల జమున రాజారెడ్డి, మాజీపిఎసిఎస్ చేర్మెన్ గురునాథం మల్లారెడ్డి,ఆలయ సిబ్బంది, రజినీకాంత్, లక్ష్మిరాజం, శివ, అర్చకులు చెంద్రశేఖర్ శర్మ, సాగర్, మధు, కైలాషం,ప్రకాష్,గోవర్ధన్ శర్మ, అంజన్న దీక్ష స్వములు తెలు రాజు, కుమార్, బొడ్డుపల్లి రాజేశం,రాజు, ఎం రాజన్న, బి శంకర్, ఎం శ్రావణ్, బి గంగాధర్, డి భీమయ్య, టి చంద్రం, ఎస్ గంగాధర్, కె నరేష్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**- సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య, గంభీరావుపేట**

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లె విధంగ ఉన్నాయని కులాల మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేజీల కడుపులు నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మండల కోఆర్డినేటర్ అవేష్, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్, శంకర్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నకు అరటి ఆకులు కమలం పువ్వుల అలాంకరణ

**- పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య, మెట్‌పల్లి**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ స్వయంభు హనుమాన్ ఆలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు అరవింద్ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి సుగంధ ద్రవ్యాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దీక్ష పరుల భజనలు హనుమాన్ చాలీసా పారాయణం భక్తి భావాన్ని చాటింది జయంతిని పురస్కరించుకొని అరటి చెట్లతో కమలం పువ్వుల అలంకరణలో స్వామి వారు భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సుధాకర్, నగేష్, శ్రీనివాస్, కళ్యాణ్, జలంధర్, ప్రసాద్,శేఖర్,కృష్ణమాచారి,శివానంద్,అరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమత్ విజయోత్సవ వేడుకలు

**సూర్య, పెగడపల్లి**

మండలంలోని వివిధ గ్రామాల్లోని అంజనేయ స్వామి దేవాలయాల్లో హనుమత్ విజయోత్సవ (హను మాన్ చిన్న జయంతి) పండుగ వేడుకలను ఆయా ఆలయాలలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. విజయోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బతకపల్లి గ్రామంలోని కొచ్చేరువు గుట్ట భక్తాంజనేయ స్వామి, పలు గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో ఆలయాల పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం నుండే అంజన్న స్వాములు, భక్తులతో ఆలయాలు కిటకిటలా డాయి. జైశ్రీరామ్ జై హనుమాన్ రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నామస్మరాలతో ఆలయాలు మారు మ్రోగాయి. భక్తులు హనుమాన్ దండకం, చాలీసా పారాయణాలు,ప్రత్యేక పూజలు,అభిషేకాలు, ఉపవాసాల తో ఆధ్యాత్మిక చింతనతో గడిపారు. భజనలు కీర్తనలు ఆలపిస్తూ భక్తితో పరవశంతో మునిగితేలారు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు నాగరాజు శ్రీనివాస చార్య, మధుసూదనాచార్య, మహేంద్ర చార్య,మధుకరాచార్య,ధీరజాచార్య,అభిలాష చార్య పాల్గొన్నారు.

## చిన్నారి మృతికి పాఠశాల విద్యార్థుల సంతాపం

**సూర్య, బీర్పూర్**

బీర్పూర్ మండలం కందేన కుంట పాఠశా లలో 2వ తరగతి చదువుచున్న గడ్డం వైష్ణవి శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మి కంగా మృతి చెందింది.

## శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి హనుమాన్ దీక్ష స్వాములు సింధూరం సమర్పిం చారు. భక్తి శ్రద్ధలతో పూజించాలి అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య,వేములవాడ**

వేములవాడ అర్బన్ మండ లం అగ్రహారం శ్రీ ఆంజనే య స్వామిని శనివారం హనుమాన్ జయంతి సంద ర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ విప్‌కు ఆలయ ఈఓ నాగరపు శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆది శ్రీనివాస్‌కు అర్చకులు వేదో ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా కాకున్నా ప్రతి ఏటా ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకునేవాడినని, అంజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఆలయ అధికారులు, అంజన్న భక్తుల సూచనల మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హను మాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు.రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష స్వాములు మాట్లాడుతూ ఆలయంలో ఉదయం నుండే అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చామన్నారు.సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులతో పాటు హనుమాన్ దీక్షాపరులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయా లని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జామా మసీదులో శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు.ఈ సందర్భంగా జామా మస్జిద్ కమిటీ అధ్యక్షులు జహంగీర్ మాట్లడుతూ దేవుడికి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నా యన్నారు. వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వస్తుందన్నారు. పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా చేయాలన్నది బీజేపీ లక్ష్యమని వారు ఆరోపించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్,కోశాధికారి లారీ అహ్మద్, ఉపా ధ్యక్షులు డీలర్ బాబా, సలహాదారులు డాక్టర్ అహ్మద్,జాఫర్ షరీఫ్,ఖాదర్,చాంద్ పాషా,ముజఫర్, మాజిద్, రఫీక్, ఇర్ఫాన్,రిజ్వాన్,ఆసిఫ్,అంజద్,తాజ్,ఇమామ్,తబ్రేజ్,జీశాన్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగినవి.

## అంజన్న ఆలయాల్లో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**సూర్య, మంథని**



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం శ్రీ హనుమాన్ దేవాలయాల్లో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట, పెంజేరు కట్ట, రావుల చెరువు కట్ట, వాగు గడ్డ, గోదావరి నది తీరంలో గల హనుమాన్ దేవాలయం, బోయిన పేటలో గల శ్రీ బలవీర హనుమాన్ దేవాలయం, మంథని మండలంలోని గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో ఆంజనేయ స్వామి జయంతి వేడుకల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రదక్షిణలు చేసి, ఆంజనేయస్వామిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ జయంతి వేడుకల్లో హనుమాన్ ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో కరీంనగర్ కు చెందిన సన్ రైజ్ హాస్పిటల్ వారు శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీగా స్పందన లభించింది. సుమారు 200 పైచిలుకు రోగులకు వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో ఉచితంగా షుగర్ పరీక్షలు మరియు ఈసీజీ, మరియు జనరల్ ఫిజీషియన్ మరియు ఇతరత్రా వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే ఈసీజీలో తేడా ఉన్నచో కరీంనగర్ కు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రొంపి కుంట తాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్, డాక్టర్ సాయి కిరణ్, క్యాంపు మేనేజర్ కొత్తూరు రాజేందర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్జీ3 ఇంచార్జ్ ఎస్వోటు జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14న రామ గుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయంతి వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్, అంబేద్కర్ విగ్రహం వద్ద చేస్తున్న ఏర్పాట్లను శనివారం లిరామగుండం-3 ఏరియా ఇంచార్జ్ ఎస్వోటు జియం బి.వి.సత్యనారాయణలి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన పనులను, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన మండల పశువైద్య అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో గత 7 సంవత్సరాలుగా పని చేసిన డా. వై.దుర్గాప్రసాద్ రెడ్డి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కి బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో ముత్తారం మండల పశువైద్య అధికారి డా.కల్యాణికి అదనపు బాధ్యతలు అప్పగించారు

## పొన్న చెట్టు సేవపై శ్రీరాముడు..

**సూర్య, గంభీరావుపేట**

మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ హెూమం బలిహరణం సుదర్శన హెూమం నిర్వహించారు. శ్రీ సీత రాముడు పొన్నచెట్టు సేవా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పొన్న చెట్టు సేవ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.